

# వల

శ్రీకంఠమూర్తి

విస్కీతో నిండిన గ్లాసు నా ముందు టేబుల్ మీదుంది. నోట్లో సిగరెట్టు పెట్టుకుని కాళ్ళురెండూ టేబుల్ మీద పడేసుకుని కళ్ళు మూసుకుని నిద్ర పోతున్నవాడిలా గిటార్ వాయిస్తున్నాడు విన్సెంట్. అతనికెదురుగా కళ్ళు తెరిచే కూర్చునివున్న నాకు ఏదో ఇంగ్లీషు సినిమా గుర్తుకొచ్చిందాక్షణం. నాకు పాశ్చాత్య సంగీతం అంతగా తెలియకాని గిటారు లోంచి సన్నగా కంపిస్తూ బయటికి వచ్చి గదినంతా ఆక్రమించుకుంటున్న ఆ ధ్వని మాత్రం చాలా మధురంగా వుంది. ఉద్రేకంతో లేచి పిచ్చి గంతులు వేయాలనిపించే లయబద్ధమైన సంగీతం కాదది కూర్చున్నచోటే హాయిగా కాళ్ళు బార్లచాపుకూర్చుని తన్మయత్వంతో వినాలనిపించే మృదువైన సంగీతం. చూడటానికి మొరటు మనిషల్లే కనిపించే విన్సెంట్ ఇంతటి మృదుమధురమైన సంగీతం వినిపించగలడని కలలో కూడా ఊహించలేదు నేను.

కళ్ళుతెరచి నా వైపు చూసిన విన్సెంట్ గిటార్‌ను కిందపెట్టి ఆశ్చర్యంతో అడిగాడు.

"నువ్వింకా పుచ్చుకోలేదా!"

నేను మాట్లాడకుండా సిగరెట్టు ముట్టించాను.

విన్సెంట్ తన గ్లాసులో వున్న విస్కీని గొంతులో పోసుకుని బిగ్గరగా కేకెట్టాడు 'లూసీ... ఒన్ మోర్ రౌండ్...' లూసీ సీసా పట్టుకుని వచ్చింది.

మోకాలికన్న నాలుగంగుళాల పైకున్న స్కర్టు, ఒకటిని బిగుతుగా అంటిపెట్టుకున్న ముదురు నీలం రంగు స్వెట్టర్ ధరించిన ఆమె శరీరంపై నా కళ్ళు వద్దన్నా పరుగెడుతున్నాయి. నా ప్రవర్తనకు నాకే సిగ్గూ, కోపం ఏక కాలంలో కలిగాయి. అసలు అంతకుముందు నేను ఎన్నోసార్లు ప్రతిజ్ఞ చేసుకున్నానుకూడా. ఆమె మొహం తప్ప (అందులోనూ ఆకళ్ళుతప్ప) మరేమి చూడకూడదని. అయినా అతి కష్టంమీద ఆమె మొహంపై నిలిపిన నా దృష్టి నా ప్రయత్నం లేకుండానే కిందికి జారిపోయేది. అలాంటప్పుడు లూసీ నవ్వే నవ్వుచూస్తే నాలో ఉద్రేకం మరింత ఎక్కువయ్యేది ఇలా జరగడం ఇది మొదటిసారికాదు, ఎన్నోసార్లు ఇలాగేజరిగింది.

'లూసీ .. జాన్ ఇంకా ముట్టుకోలేదు చూడు.' ఫిర్యాదు చేస్తున్నట్టు అన్నాడు విన్సెంట్.

జనార్దనం అన్న నాపేరును జాన్‌గామార్చి పిలుస్తాడు విన్సెంట్.

'పోనీలెండి .. ఇదే మొదటిసారి కదూ.'

'చూడుజాన్, నువ్వుడ్రింక్ తీసుకోకపోతే నే నూరుకోను ఈరోజు క్రిస్మస్. నాకు కంపెనీ ఇవ్వడానికైనా నువ్వు తీసుకోకతప్పదు. ఆ కాస్త తాగితే నువ్వేమి చచ్చిపోవుగాని, కులంమాత్రం... అంటూ పెద్దగా నవ్వసాగాడు విన్సెంట్.

'షటప్!' అంతకన్న గట్టిగా అరిచాను నేను. కులంమాట దేవుడెరుగుగాని తాగితే ఏమవుతుందో అనే భయమే నన్ను తాగకుండా ఆపింది అంతనేపు.

'తాగి ఎక్కడన్నా తెలివితప్పి పడిపోతే మీకే కష్టంకదా!' అన్నాను ఏదోవిధంగా తప్పించుకుంటే చాలనిపించిందప్పుడు.

'అదేం విషమనుకున్నావా. కొస్త తాగగానే స్పృహతప్పి పడిపోవడానికి! లూసి చూడు. దీని కన్నా డబుల్ డోస్ పుచ్చుకున్నా ఇంకా తెలివిగానే వుందికమాన్ లూసి హెల్ప్‌హిమ్‌ప్లీ!'

లూసి దగ్గరికి వచ్చి టేబుల్ మీది గ్లాసును చేతిలోకి తీసుకుంది. అబ్బ! ఎంతటి చక్కని పరిమళం ఆమె దగ్గర! చిన్న పిల్లలకు మందు తాగిస్తున్నట్టుగా నన్నుకూడా బుజ్జగించి నా జుట్టు నిమురుతూ గ్లాసును నా పెదవులకందించింది.

'తాగండి. ఏమీకాదు...పోనీ ఒకేసారి తాక్కండి కొద్దికొద్దిగా సిప్ చేయండి అం... అలా...'

నేను తలెత్తి ఆమె వైపు చూశాను. లిప్‌స్టిక్ పూసుకున్న ఎర్రటి పెదాలు క్లోజప్పులో కనిపించాయి. గ్లాసులోని ద్రవంకన్న ముందే ఆమె జుట్టు నా పెదాల్ని ముద్దెట్టుకుంది 'అబ్బ! ఊం...' అనుకుంటూ కళ్ళు మూసుకుని గ్లాసు ఖాళీ చేశాను.

తన గ్లాసును మళ్ళీ నింపడానికి వచ్చిన లూసీని తన వైపు లాక్కుని కావలించుకోబోయాడు విన్సెంట్. ఆదృశ్యం చూసి నాకు అసహ్యం కలగక పోవడం నాకే ఆశ్చర్యమనిపించింది. బహుశా నా బుర్రలో ఏదో ఒక భాగం మొద్దుబారిపోయిందేమో!

లూసి విన్సెంట్‌ను వెనక్కితోసి లోపలికి వెళ్ళిపోయింది. అతను పెద్దగా నవ్వుతూ లేచినిలబడ్డాడు,

'మ్యూజిక్ వింటావా జాన్!'

నేను మౌనంగా తలూపాను. నా ముక్కులోంచి వెచ్చటి ఊపిరి బయటికి వస్తోంది. ఉమ్మును మింగినకొద్దీ గొంతు తడారిపోతోంది. విన్సెంట్ ప్లేయరుమీద రికార్డు పెట్టాడు ఏదో విచిత్రమైన సంగీతం అలలు అలలుగా తేలివచ్చి నన్నేదో మాయాలోకంలోకి తీసుకువెళుతున్నట్టు అనుభూతి కలగసాగింది నాకు.

రికార్డు ప్లేయర్ పాట ఆపేయగానే ఆ మత్తులోంచి బయటపడి కళ్ళు తెరిచాను. ఇందాక నేను ఖాళీచేసిన గ్లాసు ఇప్పుడు మళ్ళీ నింపబడివుంది. గోడమీది గడియారం రాగయుక్తంగా తొమ్మిది సార్లు మోగింది.

"విన్సెంట్ నేనిహ వెళతా!" అంటూ లేచాను,

'అప్పుడే భోంచేయకుండానే?' వింతగా చూస్తూఅన్నాడు విన్సెంట్.

'అదికాదు .. అక్కడ నాకోసం ఎదురు చూస్తుంటారేమో! భోజనానికి వెళ్ళకపోతే ఏమన్నా అనుకుంటారేమో!' మెల్లిగా నసిగాను.

'చూడు జాన్, పిసంగితే నాకర్థంకాకుండా వుంది ఆ అనంతరామయ్యగారేమీ మీ నాన్నకాదు, ఆయన భార్య మీ అమ్మకాదు అలాంటప్పుడు వాళ్ళకు భయపడడం ఏమీ బాగోలేదు. లూసీ భోజనం రెడీయా?"

'ఆఁ ..రెడీ" అంటూ లూసీవచ్చి టేబుల్ మీద ప్లేటులు పెట్టింది

భోంచేస్తున్నప్పుడు విన్సెంట్‌తో అవీ ఇవీ మాట్లాడుతున్నా మనసంతా ఎందుకో ఇంటిమీదికే పోతోంది. నే నెప్పుడు వెళ్ళినా ఎంత ఆలస్యంగా వెళ్ళినా నిజానికి అనంతరామయ్యగారుకాని ఆయన భార్యకాని 'ఎందుకు? ఏమిటి' అని ఎప్పుడూ అడగరు కాని నాకే ఏమిటో మొహమాటంగా వుంటుంది. దానికి కారణం వాళ్ళు నా మీద చూపిస్తున్న ఆత్మీయతా, అపేక్షలేనేమో!

ఆ ఆఫీసులో నేను మొట్టమొదటిసారి డ్యూటీకి జాయినయిన రోజు అనంతరామయ్యగారు తనంతట తానుగా వచ్చి పలకరించారు. నా పేరూ, అదీ అడిగి తెలుసుకుని తనను తానే పరిచయం చేసుకున్నారు. నేను మొదట విస్తుపోయినా, తరువాత ఆయన కలుపుగోలు తనానికి సంతోషించాను.

నేను ఏదో ఫైల్ తిరిగేస్తున్నప్పుడు 'గుడ్‌మార్నింగ్ జనార్దనం ఐయామ్ అనంతరామయ్య, పర్చేజ్ ఆఫీసర్ ఎండ్ యువర్ బాస్ టూ....' అంటూ ఒక బట్టతలమనిషి వచ్చి షేక్‌హాండ్ ఇచ్చినప్పుడు నేను తికమకపడిపోయి లేచి నిలబడ్డాను.

'గ్లాడ్ టు నో యు సార్! ఐయామ్ జనార్దనం పర్చేజ్ అసిస్టెంట్.'

'ఆఁ... తెలుసు... తెలుసు! రిపోర్టిచ్చారా?'

'ఇప్పుడే ఇచ్చివచ్చాను సార్.'

'వెరీగుడ్ కూర్చోండి...' అంటూ తనూ ఒక కుర్చీలో కూర్చున్నాడు.

ఆమాటా ఈమాటా మాట్లాడినతరువాత 'మీ నాన్నగారు...' అంటూ ప్రశ్నార్థకంగా చూశారు.

'ఉన్నారు సార్. రిటైర్డ్‌ప్రొఫెసరు... వాల్తేరులో...' నేవింకా చెబుతూవుండగానే మధ్యలో ఆత్రంగా 'వారిపేరు?' అని అడిగారు.

'శ్రీనివాసరావుగారు.'

"గుడ్‌నెస్... మైగుడ్‌నెస్! భలే...భలే!' అంటూ సంతోషం పట్టలేక పెద్దగా నవ్వుతున్న ఆయనవంక విచిత్రంగా చూడసాగాను. ఇంకా అక్కడక్కడ కూర్చునివున్న క్లర్కులుకూడా తలలుతిప్పి చూశారు.

'ఫైన్! నేను వారిస్టూడెంటును, ఈసారి మీరు ఇంటికెళ్ళినప్పుడు ఉలన్ స్వెటర్ ప్రెసెంట్ చేసిన స్టూడెంటెవరని అడగండి చెబుతారు.'

జేబులోంచి కర్చీఫ్ తీసి కళ్ళు తుడుచుకుని మరి మరీ నవ్వారు అనంతరామయ్యగారు.

ఆ ఆఫీసు వాతావరణం ఇంకా కొత్తగా వుండి ఒంటరిగా ఫీలవుతున్న నాకు ఆయన స్నేహంతో కొండంత ధైర్యం వచ్చింది. అంతులేని ఆయన ఆత్మీయతవల్ల ఒక్కోసారి మరీ మొహమాటం కలిగినా మా ఇద్దరి స్నేహం కొందరు అపార్థాలు తీసేవరకూ పోయిందని విన్సెంట్ చెప్పేదాకా నాకు తెలీలేదు.

విన్సెంట్ మా ఆఫీసులో హెడ్‌క్లర్కు. అదో రకం మనిషి ఎప్పుడూ ఏదో మాట్లాడుతూనే వుంటాడు. నాజూకు తెలిని మోటు మనిషి. ఎవరేమనుకుంటారోనన్న సంకోచం ఏ మాత్రం లేకుండా తనకు తోచిందేదో మొహంమీదే అనేసి దాని పరిణామం విపరీతానికి పోతే కాళ్ళ మీదపడి క్షమాపణ కోరుకోడానికి కూడా సిద్ధపడే అమాయకుడు. మనసులో ఒకటీ పైకొకటీ తెలీని మనిషి. విన్సెంటు మా ఆఫీసులో టైపిస్టు లూసీ. వీళ్ళిద్దరిని గురించి మా ఆఫీసులో గుస గుసలు సాగుతూండేవి.

ఒకరోజు నేను ఆ విషయం గురించీ అతన్ని సరదాగా ప్రశ్నించాను. ఏ మాత్రం సంకోచం లేకుండా వెంటనే వచ్చింది సమాధానం : 'అవును నిజమే! మేమిద్దరం లవర్స్ అందులో ఆశ్చర్యమేముంది? కొంచెం వీలుచూసుకుని పెళ్ళిచేసుకుంటాం.'

'కాని పెళ్ళికాకుండానే ఒకే ఇంట్లో ఉంటున్నారటగా?'

'డోంట్ బి సిల్లీ జాన్. మేముండేది మా ఇంట్లోనేగా! దానివల్ల ఇతరులకేం నష్టం?'

అతనితో మాట్లాడి గెలవడం అసాధ్యమని పించి మౌనం వహించాను. కాని అతను మాత్రం అంతటితో ఊరుకోలేదు.

లూసీని వెంటబెట్టుకుని ఒకసారి నా దగ్గరికొచ్చి 'లూసీ ఈయనకేమో మనగురించి ఏవో సందేహాలున్నాయట, కాస్త తీర్చద్దూ!' అన్నాడు.

'ప్లీజ్ విన్సెంట్' అతనింతపని చేస్తాడని ఊహించని నేను జవాబేమి చెప్పాలో తెలియని స్థితిలో పడిపోయాను. అందరిలాగానూ లూసీ నా ముందుకొచ్చినప్పుడల్లా నేనదోరకంగా ఫీలవడం నాలోని బలహీనత కాబోలు. మరీ చనువుగా మెలిగే ఆమె తత్వం నన్ను తికమక పెట్టేది. ఏవేవో చెప్పి నన్ను సిగ్గుపడేలాచేసి, తరువాత వేళాకోళం చేయడం ఆమెకలవాటు

"జాన్, మీరోసారి మా ఇంటికిరండి అప్పుడు మీకంతా తెలుస్తుంది. ఏం వస్తారా?' అంటూ అందంగా నవ్వింది ఆమె. నేను సరేనని ఒప్పుకుని తరువాత ఎన్నోసార్లు తప్పించుకున్నాను.

అయితే క్రిస్మస్ రోజునమటుకు అలా తప్పించుకోలేకపోయాను. ఎందుకంటే విన్సెంట్ స్వయంగా స్కూటర్ మీదొచ్చి నన్ను లాక్కుపోయాడు.

"ఎందుకలా ఆ ముసలాయనవెంట తిరుగుతావు జాన్? బోరింగ్ అవదా?"

విన్సెంట్‌కు అనంతరామయ్యగారంటే పడదని నాకు తెలుసు అందుకనే కోపంగా జవాబిచ్చాను.

"మనిషిని సరిగ్గా అర్థం చేసుకోకుండా తొందరపడి ఏమనకూడదు విన్సెంట్. ఆయన ఎనిమిల్లల మన సత్వం కలవారు. నిరాడంబర వ్యక్తి. ఆయననని అనవసరంగా నోరు పాడుచేసుకోకు."

నాకు విన్సెంట్‌మీద చాలాకోపం వచ్చేసింది వారం రోజులపాటు మాట్లాడ్డమే మానేశాను.

ఒకరోజు జ్వరం వచ్చినప్పుడు నాలుగురోజులు సెలవు పెట్టి గదిలోనే వుండిపోయాను. అనంతరామయ్యగారు తిన్నగా గదిలోకొచ్చి ఇంటికి వెళదాంలే జనార్దనం అన్నారు.

ఎందుకులెండి సార్, అనవసరంగా మీకు ఇబ్బంది. నా కిక్కడే బాగుంది"

'ఊహుఁ .. అలా అంటె వీల్లేదు. ఇంట్లో వుండేది మే మిద్దరమే. మాకేం ఇబ్బందికాదు లే టాక్సీకూడా తీసుకొచ్చాను' అంటూ నేను మారు మాట్లాడానికి కూడా అవకాశం ఇవ్వకుండా సూట్‌కేస్ పట్టుకుని బయటికి నడిచారు. ఇహ మాట్లాడలేక నేనూ ఆయన్ననుసరించాను.

ఇంటికి వెళ్ళగానే ఆయిన భార్య లలితాదేవి ఎంతో ఆదరంగా ఆహ్వానించింది.

"మీ గురించి ఆయన ఎప్పుడూ చెబుతూనే వుంటారు. మీరేమీ మొహమాట పడకండి' అందామె.

'నువ్వంటె మాత్రం ఆయన మా నాన్నా లలితా? ఇక్కడికి రావడానికి ఎంత మొహమాట పడ్డాడనుకున్నావ్?' అంటూవెళ్ళి పీడిగదిని నాకోసం సర్ది వచ్చారు అనంతరామయ్యగారు.

ఆ గదికి బయటినుంచే గుమ్మం వుండడంవల్ల నా రాకపోకలకు ఎలాంటి ఇబ్బందీ కలగలేదు. ఏదో ఒక హోటల్లో చిన్న గదిలోవున్న నాకు పాగ మూరిపోయిన బాత్‌రూంలో నుండి తక్కటి డ్రాయింగ్ రూంలోకొచ్చినట్టనిపించింది.

ఇక్కడ లలితా దేవిని గురించి కొంత చెప్పక తప్పదు. అనంతరామయ్యగారు జీవితపు సంధ్యలో వున్నట్టు కనిపిస్తే ఆవిడకు మాత్రం ఇంకా ముప్పై దాటలేదేమోననిపిస్తుంది. ఒంటి బిగువు చూస్తే అలాంటి భ్రమే కలుగుతుంది. ఎవరికైనా ఎంత సాధారణంగా వున్నా చూపుల నాకర్షించే సౌందర్యమామెది. మితంగా మాట్లాడే స్వభావం సాహిత్య సంగీత కళలపైన ఉన్నతమైన అభిరుచులు ఇవన్నీ ఆమె మీద వెంటనే గౌరవం కలిగించే విషయాలు ఆమెకు పిల్లల్లేరు. పిల్లల్లేని కొరత ఆమెను ఎప్పుడూ బాధిస్తుండేది. ఆ బాధను కప్పిపెట్టడానికి అన్నట్టు ఎప్పుడూ నవ్వుతూ మాట్లాడుతూండేది అయినా పిల్లలులేని మోడు బ్రతుకు భర్తకన్నా ఆవిడనే ఎక్కువగా బాధిస్తోందని కొన్ని రోజుల్లోనే తెలిసిపోయింది నాకు, ఎప్పుడూ ఏదో ఒక పని కల్పించుకుని చేస్తూండేది. అల్లిక అల్లడమో, కథలూ, నవలలూ చదవడమో చేస్తుండేది.

ఒకరోజు రాత్రి అనుకోకుండా ఆలస్యమైపోయింది ఇంటికి రావడానికి. అప్పుడావిడ మందహాసంతో మెల్లిగా అడిగింది 'పిక్చరు కెళ్ళారా?' అని

'అవును' అని ముక్తసరిగా జవాబు చెప్పి మెల్లిగా గదిలోకి జారుకున్నాను.

నాగది గుమ్మందగ్గర నిలబడి,'కాఫీనా చేసులా

# పొట్టేలు కొండతో ఢీకొంటున్నది

— ఎం. కె. రాము

పొట్టేలు పెట పెట లాడిపోతున్నది
పట్టలేని ఆగ్రహాన్ని పెంచుకుంటున్నది.
చుట్టూ చూస్తూ రెచ్చిపోతున్నది - విక
టాట్టహాసం చేసి వీగిపోతున్నది.
చూస్తే ఏకపాత్రాభినయం - చేస్తున్నట్లున్నది.
గిరులూ - తరులూ, సహా -
చరులూ తమాషా చూస్తున్నవి.
తనువునిండా పెరిగిన వున్నితో -
ఇరులు విరబోసుకున్నట్లుంది.
తిమిరంలాంటి దాని శరీరంలో -
వెలుగు రేకల్లాంటి పేలు- ఎగిరెగిరి పడుతున్నాయి.
అప్పుడు తెలిసింది, అది
అంతర్మథనమని.
పరాక్రమిస్తున్నది
పరిభ్రమిస్తున్నది
పల్టీలు కొడుతున్నది, ఒక
పట్టాన వుండలేక పోతున్నది,
ఎగిరి దూకింది,
ఎదురుగ్గా హిమగిరి
కామెర్ల కళ్ళతో చూసింది
పచ్చని హిమగిరి-
పచ్చగా నవ్వినట్లయింది
పిచ్చిగా వెక్కిరించినట్లయింది
అంతే హిమగిరిపై - యుద్ధం ప్రకటించింది.
పరాక్రమించింది-
పురోగమించింది
వంకర కొమ్ములను - అస్త్రాలుగా
నల్లని రోమాలను - శస్త్రాలుగా
భావిస్తున్నది. అహం-
భావిస్తున్నది
రెండు కాళ్ళతో ముందుకొస్తున్నది.
నాల్గు కాళ్ళతో వెనక్కి పోతున్నది
పోట్లాటలో కొమ్ము విరిగింది -
పొట్టేలు - సొమ్మసిల్లింది.
మస్తకం రక్తసిక్తమయింది
మస్తిష్కం అస్తవ్యస్తమయింది.
అయినా "ఢీ" కొంటానంటున్నది
పరాక్రమిస్తున్నది-
పరిభ్రమిస్తున్నది
పల్టీలు కొడుతున్నది; ఒక
పట్టాన వుండలేక పోతున్నది.
అయ్యో! పాక్ పొట్టేల్.

---

కడుక్కురండి' వడ్డిస్తాను. అంది ఆవిడ.

'మీకు ఇబ్బందవుతుందని హోటల్లో భోంచేసి వచ్చేశాను' అన్నాను.

వెంటనే ఆవిడ మొహం చిన్నబోయింది. మరెప్పుడూ అలా చేయకండి. మీకు వడ్డించటం పెద్ద కష్టమేం కాదునాకు.

'ఏమాలోచిస్తున్నారు. జాన్! మీరు ఆ... ఊ... అనకుండా కూర్చుంటె నేను వడ్డించేదెలా?' అంటూ స్పూన్‌తో ప్లేటుమీద చప్పుడు చేసింది లూసి.

ఉలిక్కిపడి చూసిననేను ప్లేటు ఖాళీగా వుండటం చూసి, 'వద్దులెండి. ఇప్పటికే ఎక్కువయింది' అంటూ చెయ్యికడుక్కోడానికి వెళ్ళాను. నడుస్తూంటే తూలినట్లనిపించింది నాకు.

సిగరెట్టు ముట్టించి 'ఇహ వెళతా విన్సెంట్... గుడ్‌నైట్ లూసీ!' అని బయలు దేరబోయిననన్ను విన్సెంట్ ఆపుచేసి 'కాస్తఆగు బ్రదర్. స్కూటర్ మీద దిగబెడతా. నువ్వీస్థితిలో ఇల్లు చేరుకోలేవు' అన్నాడు.

అతను బట్టలు మార్చుకోడానికి లోపలికెళ్ళగానే నేను బయట వరండాలోకొచ్చి నిలబడ్డాను. నా వెనకాలే వచ్చిన లూసి నా పక్కనే నిలబడి 'భోజనం చేస్తూ చేస్తూ మధ్యలోనే ఎందుకు లేచారండీ! నావల్ల ఏమన్నా పొరపాటు జరిగిందా?' అని అడిగింది.

'అబ్బే! అలాంటిదేం లేదే!' అంటూ కాస్త ముందుకు జరిగాను. ఆమె మరింత దగ్గరికొచ్చింది నాకు కాళ్ళూ చేతులూ వణుకు పుట్టుకొచ్చాయి

లూసీ నా మొహంలో మొహంపెట్టి 'గుడ్‌నైట్ జాన్! సాంతాక్లాస్ బహుమానం అక్కర్లేదా?' అంది.

నేను జవాబు చెప్పేలోగానే నన్ను గట్టిగ కావలించుకుని పెదాలపైన గట్టిగా ముద్దెట్టుకుంది. షాక్ తగిలినవాడిలా చట్టున ఆమె కౌగిలినుండి విడివడి బయట స్కూటరు దగ్గరకు వచ్చి వణుకుతూ నిల్చున్నాను.

ఇంటికి ఎలావెళ్ళానో నాకేతెలీదు బట్టలుకూడా విప్పకుండా అలాగే మంచంమీద ఒరిగిపోయాను. మెదడంతా ఏదో గందరగోళమయి పోయినట్లు తోచింది.

మళ్ళీ నేను కళ్ళుతెరిచేసరికి గదిలో లైటు వెలుగుతోంది. కడుపులో ఏదో వికారం. అతికష్టం మీదలేచి బాత్‌రూంలో కెళ్ళి వాంతి చేసుకున్నాను. వేడెక్కిన తలమీద కాసిని నీళ్ళు పోసుకుని, మొహం కడుక్కుని మంచినీళ్ళు తాగి మళ్ళీగదిలో కొచ్చాను. పక్కంతా అస్తవ్యస్తంగా వుంది. మంచంమీదా, కిందా అక్కడక్కడ పడివున్న మల్లెపూలు చూడగానే అదిరిపడ్డాను. నా సాక్సుల్లో ఒకటి దిండుమీదుంది. పాంటు కుర్చీమీదుంది. వెంటనే నా దృష్టి నా శరీరంమీద పడింది. అప్పుడు నేనున్న స్థితిని చూసుకునేటప్పటికి నా మొహం పాలిపోయి, శరీరం పట్టుతప్పి కిందకూలబడిపోయాను.

'ఏం జరిగింది?' అని ఆలోచించడానికి కూడా నా మెదడు స్వాధీనంలో లేదు. ఏమిటో పిచ్చిగా.

(మిగతా 35 వ పేజీలో)

# వల

[24వ పేజీ తరువాయి]

ఎలాగో వుంది. అప్పటి నా మనస్థితి కణతలు పగిలేంతగా తలనొప్పి మొదలైంది

చేదు చేదుగావున్న పెదాలమధ్య సిగరెట్టు నుక్కుని పుల్లగీసి అంటించుకుని ఆలోచించడం మొదలెట్టాను. నా గదిలోకి ఎవరు వచ్చివుంటారు? నా బట్టలన్నీ నానుండి విడదీసిన వాళ్ళెవరు? ఈ పూలెక్కడినుంచి వచ్చాయి? ఎంత ఆలోచించినా సమాధానం దొరకలేదు ఎంతోసేపలా గడిచాక ఒక ఆకారం లీలగా మెదిలింది మనసులో. కాని దానిని స్పష్టం చేసుకోవడానికి మాత్రం నాలో సాహసం లేకపోయింది

మొత్తానికెవరో నా గదిలోకొచ్చారు. మండిపోతున్న కళ్ళను బలవంతంగా తెరచిచూశానుగాని ఆ ఆకారం స్పష్టంగా కనపడలేదు. నా కొప్పు బూపిల్లించి విముక్తిపొందాయి. ఏదో మృదువైన చేతివేళ్ళు షర్టుగుండీలు ఊడదీస్తున్నట్టు స్పష్టంగా తెలిసి మరొకసారి ప్రయత్నపూర్వకంగా కళ్ళు కొద్దిగా తెరవగలిగాను. మెరుస్తున్న జుట్టుమాత్రం బాగా కనబడింది. ఎవరిదో ఆడమొహమే సందేహంలేదు. ఆ మొహం నామీదికివంగి ఏదో చెబుతోంది మాటలుఅర్థంకాలేదు కాని ఆ పెదాలుకదులుతుండడం మాత్రం నాకు తెలిసింది. కాని ఎవరైనదీ గుర్తించలేని స్థితిలో వున్నాను. కాని కాలిపోతున్న పెనంలాగా వేడెక్కిన పెదాలతో ఆ మృదువైన పెదాలను నొక్కి అధరామృతాన్ని గ్రోలాలన్న కోరికని మాత్రం చంపుకోలేకపోయాను. రెండుచేతులతో ఆ మొహాన్ని పట్టుకుని బలవంతంగా నా మీదికి లాక్కున్నాను క్షణకాలం పాటు జరిగిన తీవ్రమైన పెనుగులాటలోనూ పెదవులు కలుసుకోక తప్పలేదు అయితే ఆ పెనుగులాడింది ఎవరు? నేనా, ఆమెనా? ఏమో! నేనది గ్రహించగల స్థితిలో లేనప్పుడు. ఏదో ఒక వింత అనుభూతి! పెనుగులాట ఎక్కువయిన కొద్దీ పట్టు మరింత బిగుసుకుంది ... ఆ తరువాత జరిగినది తల్చుకుంటే ఒళ్ళు భయంతో కంపించింది

అదంతా నా భ్రమ అని. జరగని విషయాలని మనసును ఎంత సరిపెట్టుకుందామన్నా మంచం మీద పడివున్న ఆ పూలే నిజం చెప్తున్నాయి నాలోంచి దుఃఖం ముంచుకొచ్చింది అలా ఎంతసేపు మౌనంగా రోదిస్తూ కూర్చున్నానో నాకే తెలీదు ఎందుకు రోదించానో అదికూడా తెలీదు. అంతవరకూ సభ్యతా సంస్కారాలు గల వ్యక్తిగా మెలగగలిగిన నేను నేటికి నా నిజస్వరూపం బయటపడిందని రోదించానా? లేక నాలో ఏమూలో దాగివున్న కాముకతకు తాగిన మద్యం తోడయి నాచేత అలాంటి పని చేయించిందని రోదించానా ఏమో! మొత్తానికి తెల్లవార్లూ ఏడుస్తూనే గడిపాను

బాగా తెల్లారిన తర్వాత కళ్ళు తుడుచుకుని లేచి లైటు ఆర్పాను. తెరచివుంచిన కిటికీలో నుంచి పెరట్లో మొహం కడుక్కుంటున్న అనంతరామయ్యగారు కనిపించారు. వెంటనే కిటికీ తలుపులు మూసి ఒక్క క్షణం గోడకానుకుని నిలబడ్డాను. ఆ తరువాత ఒక నిర్ధారణకి వచ్చి నా బట్టలన్నీ తీసి సూటుకేసులో పడేసుకున్నాను. గది చుట్టూ ఓసారి దృష్టి సారించాను. శిశిరకాలంలో ఆకులన్నీ రాలిపోగా బోసిపోయి మోడులా నిలిచిన చెట్టు గుర్తుకొచ్చింది. ఆ గదిని చూస్తుంటే

"లలితా, నేను బజారు కెళ్ళొస్తానా?" అనంత రామయ్యగారి మాటలు వినిపించాయి.

కిటికీరెక్క కొద్దిగా తెరచి చూశాను సంచీ పట్టుకుని బజారుకు బయలుదేరుతున్న అనంతరామయ్యగారు కనిపించారు తులసికోట దగ్గర ప్రదక్షిణాలు చేస్తూ భక్తితో కళ్ళుమూసుకున్న లలితాదేవిని అప్పుడే చూశాను. తలారా స్నానం చేసి మొహంనిండా పూసుకున్న పసుపుతో నుదుట కుంకుమ బొట్టుతో చేతులు జోడించి నిలబడి వుందామె

గది తలుపులు తెరచుకుని సూటుకేసు. హోల్డాలు బయట తెచ్చిపెట్టుకున్నాను. లలితాదేవి పూజ ముగించి లోపలికి రాగానే వెళ్ళి ఆవిడముందు నిలబడ్డాను ఏం మాట్లాడాలో తోచలేదు.

చివరికెలాగో ధైర్యం తెచ్చుకుని 'నేను వెళ్ళిపోతున్నాను. నన్ను క్షమించండి' అనగలిగాను

పాలిపోయిన మొహంతో అచేతనంగా నిలబడిపోయిన ఆమె ఏమో చెప్పడానికి ప్రయత్నించింది. కాని చెప్పలేక కొంగుతో మొహం కప్పుకొని వెక్కివెక్కి ఏడుస్తూ లోపలికి వెళ్ళిపోయింది,

నేను ఆ ఇంట్లోంచి వచ్చేశాను.

మా ఊరు చేరగానే మూడుకవర్లు పోస్టుచేశాను. ఒకటి నా ఉద్యోగానికి రాజీనామా ఇస్తూనూ అనంతరామయ్యగారికి అపార్థాలు సృష్టించి వ్రాసిన ఉత్తరాలు రెండు. అంతవరకూ అల్లుకుపోయిన మధురమైన బాంధవ్యాలను త్రెంచుకుని దూరంగా వెళ్ళిపోయినందుకు క్షమించమనీ కారణాంతరాలవల్ల మళ్ళీ ఆ ఊరువచ్చి ఉద్యోగం చేయడం అసంభవమనీ. అక్కడున్నన్నాళ్ళూ వాళ్ళు నామీద

# కాంతికి నలుపు లేదు

—కె. శివారెడ్డి

నాకు నిదరేమిటి
సూర్యుడికి చీకటేమిటి
కాలానికి అలుపేమిటి
కన్నీటికి కొలతేమిటి –
రోజూ
ఈ దారెంట
నా పాదాలు పూస్తుంటాయి
ఎప్పుడూ
నా కలం నైట్ క్వీన్;
గదులకు ప్రాణాల్లేవు- అందుకే
ఎదల్ని పేవ్ మెంట్లమీద పెంచటం
గీతాల్లో నిబంధించబడ్డ బంగ్లా స్వేచ్ఛ
మాటల్లో జీవిస్తున్న విప్లవ చైతన్యం
ఎక్కడున్నావే గొంగళీ అంటే
వేసినచోటే ఉన్నానని - ప్రగతి
ఏమీ తోచనప్పుడు కాదు
సమస్యమూ సాలోచనమీద
ఒదిగినప్పుడే
కలం పాళీమీద తపస్సు,
వెన్నెలలు చీకటిని కాల్చేస్తుంటే
చీకట్లు సూర్యుణ్ణి కంటాయనే ఆశ దోవ
చెల్లలో చేప వుంటే
మనుష్యుల్లో మాంసం మాత్రమే
ఉన్న రోజులివి.
భ్రమల వంతెనల కింద
బతుకుతున్న వర్తమానమిది
జాతరలో
జాగృతిని తొక్కిపారేస్తున్న జాతిఇది
కథ సుఖాంతం కాదు
కాలానికి కరుణ లేదు
ఆకలి అడవిలో
శాంతి వనానికి దారిలేదు
మొత్తబడిన
ఆలోచనలు మృష్టాన్నం కాలేవు
వెన్నుపూస లేని జాతి ఇది
దరిద్రం పక్కెడున్నమే దీనిగతి
కవిత్వం కత్తిలాంటిది
మొహమాటాల్లేని దది
బతుకునుంచే పుట్టిందే అయినా
బతుక్కి అది టార్చిలైటు
చెమరిస్తున్న పాళీకి
ఆర్ద్రతే గుండె
అగ్ని అంతస్సింధువు
అందుకే
కాంతికి నలుపు లేదు
కవిత్వానికి నిదర లేదు




# కుటుంబ నియంత్రణ

— కొమ్మరాజు రాజ్యలక్ష్మి

"కుటుంబము రాజ్యమునకు ప్రతిబింబము" అన్న విషయము అందరికీ తెలిసినదే. ఎందుకంటే అన్ని విషయములలోను కుటుంబము రాజ్యమునే పోలియుండును. కుటుంబములో నివసించే వ్యక్తులకుకూడ కొన్ని అవసరములు, సమస్యలు ఉంటాయి కొన్ని కుటుంబముల కలయికయే గదా మరి రాజ్యము. కుటుంబములోనివారి అందరి అవసరములు (కనీస) తీరి సుఖసంతోషములతో కళకళలాడిననాడే గదా రాజ్యమూ బాగుండేది, మరి కుటుంబములోని సభ్యులందరు సుఖ సంతోషాలతో ఉండాలంటే అత్యంతావశ్యకమైనది మెరుగైన ఆర్థిక స్థితి వచ్చే ఆదాయముమీద ఆధారపడే సభ్యుల సంఖ్య ఎక్కువయిన ఎడల వారి వారి అవసరములు తీరడముకష్టము, అప్పుడు వారందరిలోను అసంతృప్తి చోటు చేసుకొంటుంది. యజమాని మానసిక ఆందోళనకు గురి అవడము తత్ఫలితముగా తీరనన్ని (తీర్చలేని) సమస్యలు కళ్ళముందు నాట్యము చేయును. నేటి 20 వ శతాబ్దపు శాస్త్ర యుగములో మానవుడు తన మేధా సంపత్తిద్వారా తన జీవితమునకు పూల బాట నేర్పరచుకోవాలని ప్రయత్నిస్తున్నాడు. ఇంత ఉపోద్ఘాతము ఎందుకు వ్రాయవలసి వస్తోందంటే పరిమిత కుటుంబమువలన లాభములు గ్రహించి శాస్త్ర జ్ఞానముతో 'కుటుంబ నియంత్రణ' కనిపెట్టబడింది. దీనివలన ఆరోగ్యమునకు రక్షణేగాని అపకారము కల్గదని, కుటుంబము చింతలులేక యుండవచ్చునేగాని కలతలతో నిండదని నిరూపింపబడినది. అన్ని కోణములలో మంచి చూసినప్పటికి దీనివలన లాభములే ఎక్కువగా కనిపించుతాయిగాని నష్టములుగావు.

లాభములు: ముందు కుటుంబ నియంత్రణ వలన కల్గెడి లాభములను గురించి ప్రస్తావిద్దాము. (1) కుటుంబ నియంత్రణ వలన చింతలు లేని చిన్న కుటుంబ మేర్పడుతుంది. ఏలననగా వచ్చెడి ఆదాయమును పంచుకొను సభ్యులసంఖ్య తక్కువ. దానితో వారు సుఖశాంతులతో తమ సభ్యులతో మనగల్గుతారు. (2) దీనివలన పొదుపు బాగా సాధ్యపడగలదు. వచ్చే ఆదాయమంతా కుటుంబ ఖర్చులకే వృథా అయిపోక పొదుపు చేయవచ్చును (3) "ఆరోగ్యమే మహాభాగ్యము" అన్నది లోక విదితమే గదా! తల్లి ఆరోగ్యముగా ఉంటేనేగదా పిల్లలు ఆరోగ్యవంతముగా పుడతారు. మరి ఆమెకు ఎక్కువసార్లు డెలివరీ అయినయెడల ఆరోగ్యము చెడే పరిస్థితులు ఏర్పడుతాయి. కాబట్టి తల్లి బిడ్డలు ఆరోగ్యవంతముగా ఉండాలంటే ప్రతి కుటుంబమందు భార్యాభర్తలలో ఎవరైనా దీనిని పాటించితీరాలి. (4) తక్కువమంది పిల్లలుంటె ప్రతి గృహస్థు తనకి వచ్చే ఆదాయముతో వారికి పుష్టికరమైన తిండి పెట్టి పోషించగలడు. ఉన్నత విద్య నభ్యసింపచేయగలడు. సక్రమమైన శిక్షణలో వారిని పెంచి పెద్దచేయగలడు. అదే ఎక్కువ మంది పిల్లలయితే వారికి వలయు అవసరములు తీర్చలేడు. సక్రమమైన శిక్షణలో పెంచలేడు. దానికితోడు అవసరమైన మానసికాందోళనకు గురి కావలసివచ్చును. కావున ఈ "కుటుంబ నియంత్రణ" వలన కుటుంబమునకు తద్వారా సంఘమునకు, దేశమునకు ఎనలేని లాభములు చేకూరగలవు.

ఆవశ్యకత: ఇపుడు ఈ కుటుంబనియంత్రణ యొక్క ఆవశ్యకత ఏపాటిదో పరిశీలిద్దాము. కుటుంబనియంత్రణ అమలు పరచని ఎడల ముఖ్యముగా కలిగెడిది జనాభా పెరుగుదల. మన దేశము ఇతర దేశాలతో పోల్చి చూస్తే పారిశ్రామికముగాను, ఆర్థికముగాను వెనుకబడి యున్నది. కారణము దాదాపు 200 సం॥ల పాటు విదేశీ పాలనలో మ్రగ్గడమే. వివిధ రంగములలో (పారిశ్రామిక, ఆర్థిక మొ॥) అభివృద్ధి సాధించాలంటే ముందు దేశములోగల ముఖ్య సమస్యల పరిష్కారము జరగాలి. కాని ఇతర దేశాలలో మన దేశముతో పోల్చి చూస్తే ఇలాటివి (మన దేశమందుగల లాటివి) తక్కువే. మన దేశమందుగల ముఖ్య సమస్య జనాభా పెరుగుదల. దాని నుండి పుట్టినవే నిరుద్యోగ సమస్య, ఆహార సమస్య మొ॥గునవి. ఎక్కడ ధనము మన ప్రభుత్వమునకు ప్రజలకు ఆహార పదార్థములు సమకూర్చడముతోనె సరిపోతోంది. ఇంకా పెరిగిపోతున్న నిరుద్యోగులకు ఉద్యోగములు చూపించలేక సతమౌతున్నది. విదేశాల నుండి తీసికొన్న ఋణ భారముతో క్రుంగిపోతున్నది. ఇంక అపుడు పారిశ్రామిక అభివృద్ధి గురించి, శాస్త్రాభివృద్ధి గురించి వేరే అడగాలా! ప్రతి కుటుంబములోని సభ్యుల సంఖ్య పెరిగిపోతుంటే వారి వారి అవసరములు తీరడము దుర్లభము అవుతున్నది. ఒక కుటుంబములోని సభ్యుల సంఖ్య పెరిగిపోతే యజమాని ఆదాయము పెరగని ఎడల అతడెంత శ్రమకు గురికావల్సి వస్తోందో వేల కుటుంబముల కలయిక ఐన రాజ్యము విషయములోనూ అంతేగదా! ఇదిఏ ఒక్కరికో సంబంధించిన సమస్యగాదు, ఒక్కరి వలన తీరేదిగాదు. దేశమందలి ప్రతి ఒక్కరికి సంబంధించినది. మానవుడు స్వలాభాపేక్ష కొరకే పని అయినా సహజముగా చేస్తాడు. (గలడు) అది అతని నేచర్ కాబట్టి ఈ కుటుంబ నియంత్రణను గాని జనాభా పెరుగుదల సమస్యను గాని రాజ్య పరముగా చూడలేకపోయినను ప్రతి గృహస్థు తన కుటుంబ సుఖశాంతుల కొరకు (ఆరోగ్యము, మెరుగైన ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా) అయినా దీని యొక్క ఆవశ్యకతను గుర్తించి పాటించి తీరాలి.

ప్రచారము:- ఇక మనదేశములో ఈ కుటుంబ నియంత్రణ ప్రచారమెలా సాగుతోందో పరిశీలించుదాము. తరతరాల నుంచి మన దేశములోని ప్రజలు కొన్ని రకములయిన సెంటిమెంట్సును ఏర్పరచుకొన్నారు. మారుతున్న కాలముతోబాటు వాటిని పూర్తిగా మార్చుకొనలేక గడించిన విజ్ఞానముతో వాటినే (ఒకవిధముగా మూఢ నమ్మకములనే) అనుసరించలేక సతమతమౌతున్నారు. ప్రస్తుత విషయము కుటుంబ నియంత్రణ గనుక దానినే ఉదాహరణలు తీసికొందాము. ఈ కుటుంబ నియంత్రణ అమలు పరచుటయనేది ప్రకృతి విరుద్ధమైన పని అని ఒకవిధముగా హత్య గావించుట యని రకరకములైన అభిప్రాయములున్నాయి. దానితో వారు ఈ కుటుంబ నియంత్రణను అనుసరించలేకపోతున్నారు, మరి ఫారిన్ కంట్రీస్‌లో ఇలాటి విషయముల్లో మన దేశములో కంటె మెరుగ్గానే కనిపిస్తారు మన దేశములో విద్యావంతులైన వ్యక్తులుగూడా ఇలాటి బూజుపట్టిన భావములను వదిలించుకొని ప్రగతి పథములోనికి అడుగిడకపోవడమనేది శోచనీయము. మనదేశములో ఇతర దేశాలతో పోల్చిచూస్తే విద్యావంతుల సంఖ్య తక్కువ. అపుడు ఇంకా ఆ నిరక్షరాస్యులకు ఈ కుటుంబ నియంత్రణ గురించి బోధపరచి అమలుపరచడమనేది ఒక క్లిష్టతరమైన సమస్య గదా! అయినా ప్రభుత్వము శక్తివంచన లేకుండా ముమ్మరముగా ప్రచారము చేస్తోనే ఉన్నా ఇంకా ప్రజల పూర్తి సహకారము లభించడములేదనే చెప్పవచ్చును, అందరూ సహకరించిననాడేగదా ఏదైనా ప్రభుత్వము తలపెట్టిన కార్యము సఫలము కాగలదు!

ఈ కుటుంబ నియంత్రణ ప్రచారము సఫలము కావాలంటే ప్రజలందరూ సహృదయముతో అర్థము చేసికొని దీనిని ఆదరించాలి. అంతేగాక తల్లిదండ్రుల

---

చూపించిన ఆప్యాయతకు కృతజ్ఞత లర్పిస్తూ వ్రాశాను.

ఆ తరువాత జరిగినదంతా మరచిపోయి ఆ తలపులను మనసులోంచి తుడిచేయాలని ప్రయత్నించి అందులో కొంతవరకూ విజయం సాధించానుకూడా. కాని అంతలో ఈ ఉత్తరం వచ్చి మళ్ళీ నా మనసులో కల్లోలం రేపింది.

నేనిప్పుడు ఒక బిడ్డకు తల్లినయి, ఆస్పత్రిలో వున్నాను. ఎల్లుండి నా నోముల పంటను తీసుకుని ఇంటికి వెళ్ళిపోతున్నాను. ఈ లోగా వీలయితె ఒక్కసారి వచ్చి బాబును చూసి వెళ్ళగలరా? దయచేసి ఎలాగైనా ఒక్కసారి వచ్చి మీ అబ్బాయిని చూసి, నన్ను క్షమించి గలరని ఆశిస్తూ,

— లలితాదేవి.

★